# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం | 20 మార్చి 2025 | పేజీలు 8


## ఎన్నో ఏళ్ల చిక్కుముడికి పరిష్కారం చూపించాం



హైదరాబాద్ పెన్ పవర్:ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఎస్సీ బిల్లు ఆమోదించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఎస్సీ సంఘాలు అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..

-4 లో

## బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని...

# రెవెన్యూ పంజా..



బౌరంపేట్ సర్వే నెంబర్ 580లో అక్రమ నిర్మాణం కూల్చివేత..

సర్వే నెంబర్. 575, 576, 580 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత..




- దుండిగల్ గండిమైసమ్మ మండలం బౌరంపేట్‌లో 6 అక్రమ కట్టడాలు..
- తహశీల్దార్ మతీన్ ఆదేశాలతో..! ఆర్ఐ అవినేష్ ఆధ్వర్యంలో కూల్చివేతలు..
- మూడు రూములు మూడు బేస్మంట్ నిర్మాణాలు కూల్చివేసిన అధికారులు..
- ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరిక..
- బౌరంపేట్ ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో హెచ్చరిక బోర్డులకు ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ ఆదేశం..
- చెరువు ఎఫ్‌టిఎల్, కట్టుకాలువ కబ్జాలపై సర్వే నిర్వహించి హెచ్చరిక బోర్డులు: ఆర్ఐ..

-2లో




## ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్‌లపై..
## డిఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీలు..

జగద్గిరిగుట్టలో హాసిని క్లినిక్..!బాచుపల్లిలో సహజ క్లినిక్, బుచ్చిబాబు క్లినిక్‌లు సీజ్..

- మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఉమాగౌరి ఆధ్వర్యంలో ఆకస్మిక తనికీలు..
- క్లీనికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ అమలులో భాగంగా ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్‌లపై దాడులు..
- డి-ఫార్మ్ అర్హతతో నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా అవతారమెత్తి చికిత్స..
- క్లీనికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని ఉల్లంఘించి ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్‌ల నిర్వహణ..
- ప్రజలకు ప్రమాదకరంగా ఆరోగ్యాన్ని అందించే విధంగా వైద్య సేవలు..
- మూడు క్లీనిక్‌లను సీజ్ చేసి నోటీసులు జారీ చేసిన మేడ్చల్ జిల్లా డిఎంహెచ్‌ఓ ఉమాగౌరి..

-3 లో

## గ్లోబల్ సిటీగా హైదరాబాద్..



### ట్రిలియన్ ఎకానమీ వైపు అడుగులు

- ముచ్చర్లలో యంగ్ ఇండియా టెక్నికల్ యూనివర్సిటీ ఏర్పాటు
- బీఎఫ్ఎస్ఐ రంగంలో 10 వేల మంది విద్యార్థులకు లబ్ధి

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ 2050కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్లోబల్ టెక్ హబ్ లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించింది. హైదరాబాద్ ను గ్రీన్ టెక్ సిటీగా తీర్చిదిద్దనుంది. తెలంగాణ రైజింగ్ 2050 లక్ష్యంగా ట్రిలియన్ ఎకానమీ వైపు అడుగులు వేస్తోంది. డిజిటల్ తెలంగాణ కోసం మాస్టర్ ప్లాన్ లో – సోలార్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులు పొందుపర్చింది. ముచ్చర్లలో యంగ్ ఇండియా టెక్నికల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుంది. ఏఐ సిటీ కోసం

-4 లో

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ భారీ పెట్టుబడులు



హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ కు విదేశీ కంపెనీలు క్యూ కడుతున్నాయి. హైదరాబాద్ పెట్టుబడులు పెట్టేందుకు మరో కంపెనీ ముందుకొచ్చింది. అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ కంపెన మెక్ డొనాల్డ్స్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. అసెంబ్లీలోని సీఎం చాంబర్ లో మార్చి 19న సీఎం రేవంత్ రెడ్డితో మెక్ డొనాల్డ్స్ సంస్థ ఛైర్మన్ , సీఈవో క్రిస్ కెంజ్జిన్స్కి తో

-4 లో

# బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని...

# రెవెన్యూ పంజా..

## సర్వే నెంబర్. 575, 576, 580 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత..



బౌరంపేట్ సర్వే నెంబర్ 580లో అక్రమ నిర్మాణం కూల్చివేత..



బౌరంపేట్ సర్వే నెం.575 ప్రభుత్వ భూమిలో..

- దుండిగల్ గండిమైసమ్మ మండలం బౌరంపేట్‌లో 6 అక్రమ కట్టడాలు..
- తహశీల్దార్ మతీన్ ఆదేశాలతో..! ఆర్ఐ అవినేష్ ఆధ్వర్యంలో కూల్చివేతలు..
- మూడు రూములు మూడు బేస్మంట్ నిర్మాణాలు కూల్చివేసిన అధికారులు..
- ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరిక..
- బౌరంపేట్ ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో హెచ్చరిక బోర్డులకు ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ ఆదేశం..
- చెరువు ఎఫ్‌టిఎల్, కట్టుకాలువ కబ్జాలపై సర్వే నిర్వహించి హెచ్చరిక బోర్డులు: ఆర్ఐ..

**దుండిగల్, పెన్ పవర్, మార్చి 19:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం, బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడ ఝుళిపించారు.. ప్రభుత్వ భూమిలో నిర్మించిన 6 అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం చర్యలు చేపట్టారు.. దుండిగల్ తహశీల్దార్ మతీన్ ఆదేశాల మేరకు, ఆర్ఐ అవినేష్ ఆధ్వర్యంలో, రెవెన్యూ సిబ్బంది వెళ్ళి జేసిబితో కూల్చివేశారు..బౌరంపేట్ సర్వే నెంబర్ 575 లో 2 అక్రమ నిర్మాణాలు, సర్వే నెం.576 కల్లు కపౌండ్ వెనుక 3 బేస్మంట్‌లు, సర్వే నెంబర్ 580 సెకండ్ లేఅవుట్‌లో ఒక రూము మొత్తం 6 నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు.. రెండేళ్ళకోసారి రెవెన్యూ అధికారులు మారుతుండటం.. ప్రభుత్వ భూముల విషయంలో ఎప్పటికప్పుడు నిర్లక్ష్యం వహించడం..! కబ్జాదారులకు సులభతరంగా మారింది..! ప్రభుత్వ ఖాళీ స్థలాలు గుర్తించి వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పరిరక్షణకు చర్యలు చేపట్టాలని, పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..

### వ్యవసాయం మాటున.. కబ్జాల పాలు..

అసైన్డ్ భూములను వెనక్కి తీసుకున్న ప్రభుత్వం.. వాటి పరిరక్షణలో మాత్రం అలసత్వం ప్రదర్శిస్తుందనే చెప్పాలి.. సాగుచేస్తున్న భూములను మానవతా దృక్పధంతో వదిలేస్తుంటే.. ప్లాట్‌లుగా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ఒక్క దుండిగల్ గండిమైసమ్మ మండలంలోనే వేలకోట్లు విలువైన ప్రభుత్వ భూములు చూస్తుండగానే అన్యాక్రాంతం అవుతున్నాయి.. దుండిగల్ సర్వే నెంబర్ 453, 454లో వందల ఎకరాల్లో..99 సంవత్సరాల లీజుపేరుతో విక్రయించి,.! ప్రభుత్వ భూముల్లో గెస్ట్‌హౌస్‌ల నిర్మాణాలు, ఇటుకబట్టీలు నిర్వహిస్తూ, వ్యాపారాత్మక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.. దొమ్మర పోచంపల్లి సర్వే నెం.120,లోనూ నిత్య కబ్జాలు.. బహదూర్‌పల్లి 227లో 353.35 ఎకరాలు.. సర్వే నెం.131 ప్రభుత్వ భూమిలోనూ కబ్జాల బాగోతమే.. బౌరంపేట్ గ్రామ పరిధిలో 166 ప్రభుత్వ భూమి.. బౌరంపేట్ సర్వే నెంబర్ 575, 576, 577, 578, ప్రభుత్వ భూములు(బుధవారం రెవెన్యూ కూల్చివేసినవి) ఏడాదికి ఏడాది హారతి కర్పూరంలా కరిగిపోతున్న ప్రభుత్వ భూములపై మేడ్చల్ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ), మల్కాజిగిరి ఆర్డీవో దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు..

బౌరంపేట్ సర్వే నెం.575 అసైన్డ్ భూమిలో..



సర్వే నెంబర్ 576 అసైన్డ్ భూమిలో..





బౌరంపేట్ సర్వే నెం.576 అసైన్డ్ భూమిలో..






- మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఉమాగౌరి ఆధ్వర్యంలో ఆకస్మిక తనికీలు..
- క్లీనికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ అమలులో భాగంగా ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్‌లపై దాడులు..
- డి-ఫార్మ్ అర్హతతో నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా అవతారమెత్తి చికిత్స..
- క్లీనికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని ఉల్లంఘించి ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్‌ల నిర్వహణ..
- ప్రజలకు ప్రమాదకరంగా ఆరోగ్యాన్ని అందించే విధంగా వైద్య సేవలు..
- మూడు క్లినిక్‌లను సీజ్ చేసి నోటీసులు జారీ చేసిన మేడ్చల్ జిల్లా డిఎంహెచ్ఓ ఉమాగౌరి..




# ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్‌లపై..
# డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు..

## జగద్గిరిగుట్టలో హాసిని క్లినిక్..!బాచుపల్లిలో సహజ క్లినిక్, బుచ్చిబాబు క్లినిక్‌లు సీజ్..








**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 19:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి ఆధ్వర్యంలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్ట్ అమలులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్‌లను ఆమే ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు..ముందుగా జగద్గిరి గుట్టలోని శివనాగుల శ్రీనివాస్ నిర్వహిస్తున్న "హాసిని ఫస్ట్ ఎయిడ్ క్లినిక్"ను ఆకస్మిక తనిఖీ చేశారు..మూడు పడకలు, యాంటీబయాటిక్స్, సర్జికల్ ఎక్విప్‌మెంట్, మల్టీ-పారామీటర్ పేషెంట్ మానిటర్స్, బ్లడ్ సాంపిల్ కలెక్షన్ వెక్యుటైనర్స్ వంటి వైద్య పరికరాలు అనధికారంగా వాడుతున్నారని నిర్ధారించారు.. అంతేకాకుండా ప్రతీక్ అనే వ్యక్తి ఫార్మ్-డి అర్హతతో నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా అవతారమెత్తి అనధికారిగా హాసిని క్లినిక్‌ను సందర్శించి, చికిత్సలు అందిస్తున్నాడని గుర్తించారు.. చట్టాన్ని ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఆలోపతి మందులు అందించడంతో పాటు, ప్రజలను ప్రమాదంలో పెడుతున్నట్లు డిఎంహెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.. అక్రమాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణతో "హాసిని ఫస్ట్ ఎయిడ్ క్లినిక్" "సీజ్" చేశారు.. క్లినిక్ నిర్వాహకులకు డిఎంహెచ్ఓ నోటీసులు జారీ చేశారు..



## బాచుపల్లిలో రెండు క్లీనిక్‌లు సీజ్..



మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఉమాగౌరి బాచుపల్లిలోని క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని ఉల్లంఘించిన "సహజ పోలీ క్లినిక్" అండ్ బుచ్చిబాబు ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను సీజ్ చేశారు.. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ.ఉమాగౌరి బాచుపల్లి "సహజ పోలీ క్లినిక్" బుచ్చిబాబు ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో విస్తృతంగా తనిఖీలు చేశారు.. క్లినిక్ నమోదును చేయించుకోక పోవడమే గాక, ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం కలిగించే విధంగా అనియంత్రిత వైద్య సేవలను అందిస్తున్నట్లు డిఎంహెచ్ఓ గుర్తించారు..మరోవైపు నిర్వాహకులు నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా అవతారమెత్తి, యాంటీబయాటిక్స్ రాయడం, ఇన్ఫ్యూషన్లు ఇవ్వడం వంటి అనుచిత వైద్యచర్యలు చేపడుతున్నట్లు బట్టబయలు అయిందని తెలిపారు.. అనుభవం, అర్హత లేని వ్యక్తులచే క్లీనిక్ నిర్వహిస్తున్నట్లు ఆధారాలతో ఆకస్మిక తనిఖీ నిర్వహించామని అన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఆలోపతి మందులు ప్రజా మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.. నిర్వాహకులు అక్రమ వైద్య సేవలు కొనసాగించడాన్ని గుర్తించిన డిఎంహెచ్ఓ, "సహజ పోలీ క్లినిక్, బుచ్చిబాబు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ క్లినిక్‌ను "సీజ్" చేశారు.. ఈ కార్యక్రమలో డాక్టర్ వినోద్, ఉప ప్రోగ్రాం అధికారి (క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం), డిపిఎంఓ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు..

## గ్లోబల్ సిటీగా హైదరాబాద్..
## ట్రిలియన్ ఎకానమీ వైపు అడుగులు

- మొదటి పేజి తరువాయి

200 ఎకరాల్లో ప్రత్యేక టెక్నాలజీ సిటీ ప్రణాళిక రూపొందించారు.

ఐటీఐను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చనుంది. 65 ఐటీఐలలో టాటా టెక్నాలజీ భాగస్వామ్యంతో ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టనున్నారు. బీఎఫ్?ఎస్ఐ రంగంలో టెక్ ట్రైనింగ్ -తో10,000 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. తెలంగాణ డిజిటల్ ఉపాధి కేంద్రానికి ఆధునికీకరణ, హైదరాబాద్ ఐటీ %ఠ% ఫిన్టిక్ రంగాల్లో ఉపాధి వృద్ధి కేంద్రంగా ఎదుగుతుంది. బయోటెక్, ఫార్మా, ఈవీ తయారీలో గ్లోబల్ తయారీ హబ్ గా తెలంగాణ మారనుంది. ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంలో టెక్ స్కిల్స్ పెంచనున్నారు. యువత కోసం టెక్, ఏఐలో ప్రాథమిక స్థాయి శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్స్ ప్రారంభించనున్నారు. కొత్తగా డిజిటల్ ప్లాట్?ఫాంలపై ఉపాధి అవకాశాలను విస్తరిస్తారు. 'తెలంగాణ: చైనా ๐1' విధానంతో ఇండస్ట్రీలో ముందుండే లక్ష్యంగా ముందుకెళ్లనున్నారు.

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ భారీ పెట్టుబడులు

- మొదటి పేజి తరువాయి

పాటు సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు తెలంగాణతో ఒప్పందం చేసుకున్నారు. గ్లోబల్ ఇండియా ఆఫీస్ ను హైదరాబాద్ లో 2 వేల మంది ఉద్యోగులతో ఏర్పాటు చేస్తామని మెక్ డొనాల్డ్ సీఈవో క్రిస్ కెంజ్జిన్స్కి తెలిపారు. మెక్ డొనాల్డ్స్ హైదరాబాద్‌ను ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉందన్నారు రేవంత్. గ్లోబల్ సెంటర్ ను తమ రాష్ట్రంలోనే ఏర్పాటు చేయాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్నా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు రావడం గర్వంగా ఉందన్నారు. మెక్ డొనాల్డ్స్ కు అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతుల నుంచి సమకూర్చేలా అవకాశం కల్పించాలన సీఎం రేవంత్ కోరారు.

## ఎన్నో ఏళ్ల చిక్కుముడికి పరిష్కారం చూపించాం

- మొదటి పేజి తరువాయి

ఎస్సీ వర్గీకరణపై సుధీర్ఘ నిరీక్షణకు తెరపడిందన్నారు. పట్టుదలతో దళితులకు న్యాయం చేశామన్నారు.ఎన్నో ఏళ్ల చిక్కుముడికి పరిష్కారం చూపించానన్నారు. ఎవరు ఏమనుకున్నా దళిత జాతికి న్యాయం జరిగిందని చెప్పారు రేవంత్. కాంగ్రెస్ ఎప్పుడు దళితుల పక్షానే ఉంటుందన్నారు సీఎం రేవంత్దళిత ఎమ్మెల్యేను బీఆర్ఎస్ సస్పెండ్ చేసిందన్నారు సీఎం రేవంత్..కాంగ్రెస్ బిల్లు పెట్టడంతో బీఆర్ఎస్ అనివార్యంగా మద్దతిచ్చిందన్నారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్న చోట వర్గీకరణ ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. దళితులను ఉన్నత స్తానాల్లో నియమించామని చెప్పారు. ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ చేస్తున్నామని చెప్పారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో చేయలేదన్నారు. సీనియర్ లాయర్లను నియమించడంతో ఈ కేసు గెలిచామన్నారు రేవంత్. సుప్రీం కోర్టు తీర్పును అమలు చేశామన్నారు. ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యే వరకు నోటిఫికేషన్లు కూడా ఇవ్వలేదన్నారు రేవంత్.ఎస్సీ వర్గీకరణలో 15 శాతం రిజర్వేషన్ల కేటాయించామని తెలిపారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించి మొత్తం గ్రూప్-1లో ఒక శాతం, గ్రూప్-2లో 9శాతం, గ్రూప్-3కి 5 శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు రేవంత్.

నన్ను ఒక్కడినే కాదు..రాహుల్ ను కూడా అభినందించాలన్నారు రేవంత్. అభినందన సభ పెడితే రాహుల్ కూడా వస్తారని చెప్పారు. సీఎంగా మీ వాడే ఉన్నాడని భావించాలన్నారు. ఎస్సీ కులాల సంక్షేమం అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామన్నారు సీఎం రేవంత్.


# స్పై కెమెరాల అంశంపై విచారణ... విక్రయాలపై కేంద్రానికి ఆదేశాలు జారీ చేయలేమన్న హైకోర్టు

- ఆన్‌లైన్, దుకాణాల్లో స్పై కెమెరాలు లభిస్తున్నాయన్న న్యాయవాది శ్రీరమ్య
- స్పై కెమెరాల విక్రయాలపై నియంత్రణ ఉండాలన్న న్యాయవాది
- దుర్వినియోగం చేస్తే చర్యలు తీసుకునేలా చట్టాలు ఉన్నాయన్న కేంద్రం తరపు న్యాయవాది



**హైదరాబాద్ పెన్ పవర్:**మహిళా వసతి గృహాల్లో బాత్రూంలు, గదుల్లో స్పై కెమెరాలు దర్శనమిస్తున్న నేపథ్యంలో, వాటి విక్రయాలపై నియంత్రణ విధించాలని న్యాయవాది శ్రీరమ్య తెలంగాణ హైకోర్టును కోరారు. స్పై కెమెరాల విక్రయాలపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై నేడు తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆన్‌లైన్, దుకాణాల్లో స్పై కెమెరాలు సులభంగా లభ్యమవుతున్నాయని న్యాయవాది శ్రీరమ్య కోర్టుకు తెలియజేశారు. స్పై కెమెరాలను దుర్వినియోగం చేస్తే చర్యలు తీసుకునేందుకు చట్టాలు ఉన్నాయని కేంద్రం తరపు న్యాయవాది ముఖర్జీ కోర్టుకు తెలిపారు. ప్రతి మొబైల్‌లోనూ కెమెరాలు ఉన్నందున వాటిని ఎలా నియంత్రించగలమని న్యాయమూర్తి ప్రశ్నించారు. మొబైల్ కెమెరాలను గుర్తించే అవకాశం ఉందని, కానీ స్పై కెమెరాలను రహస్యంగా అమర్చుతున్నారని శ్రీరమ్య కోర్టుకు తెలిపారు. కాబట్టి స్పై కెమెరాల విక్రయాలపై మార్గదర్శకాలు జారీ చేసేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోర్టును కోరారు. అయితే, ఈ విక్రయాలపై కేంద్రానికి ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేమని హైకోర్టు స్పష్టం చేసింది.

# రైతు భరోసాకు 18 వేల కోట్ల నిధులు కేటాయింపు




**హైదరాబాద్ పెన్ పవర్:** అసెంబ్లీలో మూడోసారి రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రేవంత్ సర్కార్ రైతులకు శుభవార్త చెప్పింది. బడ్జెట్?లో రైతు భరోసాకు రూ.18 వేల కోట్లను కేటాయించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులకు ఏడాదికి ఎకరానికి 12 వేల రూపాయలు అందుతాయని ఈ సందర్భంగా భట్టి తెలిపారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అవకతవకలకు అడ్డుకట్ట వేసి.. రైతు భరోసా అందిస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్?లో పెద్ద పీట వేసింది. వ్యవసాయ శాఖకు బడ్జెట్?లో 24 వేల 439 కోట్లు కేటాయించారు.

రాష్ట్రంలో మూడెకరాల భూమి ఉన్న రైతులకు ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమ చేసిన సంగతి తెలిసిందే. రూ.1,230.98 కోట్లను రైతుల అకౌంట్లలో వేసింది. దీంతో ఇప్పటి వరకు మొత్తం 44.82 లక్షల మంది రైతులకు రూ.3,487.82 కోట్ల రైతు భరోసా నిధులు అందాయి. జనవరి 26న పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక గ్రామానికి రూ.568.99 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసి ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఫిబ్రవరి 5న రాష్ట్రవ్యాప్తంగా ఒక ఎకరం వరకు ఉన్న 17 లక్షల మంది రైతులకు చెందిన 9.29 లక్షల ఎకరాల భూమికి గాను రూ.557.54 కోట్లు జమ చేశారు. రెండెకరాల వరకు ఉన్న రైతులకు ఫిబ్రవరి 10న 13.23 లక్షల మందికి, ఫిబ్రవరి 12న రికార్డులు అప్‌డేట్ చేసిన 56 వేల మంది రైతులకు రూ.38.34 కోట్లతో కలిపి మొత్తం రూ.1,130.29 కోట్లు నిధులు జమ చేశారు. అదే రోజు మూడెకరాల వరకు ఉన్న 9.56 లక్షల మంది రైతులకు చెందిన 20.51 లక్షల ఎకరాలకు రూ.1,230.98 కోట్లు నిధులను డైరెక్ట్? బెనిఫీషియరీ ట్రాన్స్‌ఫర్ ద్వారా రైతు ఖాతాల్లో వేశారు. దీంతో ఇప్పటి వరకు 44.82 లక్షల మంది రైతులకు చెందిన 58.13 లక్షల ఎకరాలకు రైతు భరోసా కింద రూ.3,487.82 కోట్ల నిధులను ప్రభుత్వం జమ చేసింది. మిగతా వారికి త్వరలో నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. బడ్జెట్?లో రైతు భరోసాకు 18 వేల కోట్లు కేటాయించడంతో రేపోమాపో రైతు భరోసా అర్హులైన లబ్దిదారులకు అందనుంది.

# ట్రిలియన్ డాలర్ల ఎకానమీ కాదు .. ట్రిలియన్ డాలర్ల అప్పు చేస్తారు: కేటీఆర్





**హైదరాబాద్ పెన్ పవర్:**బడ్జెట్ లో ఆరు గ్యారెంటీలకు నిధుల ఊసేలేదన్నారు మాజీ మంత్రి కేటీఆర్. నిరుద్యోగులను కాంగ్రెస్ పట్టించుకోలేదన్నారు. పెన్షన్ , తులం గోల్డ్ పథకాల ఊసేలేదన్నారు. చేనేతలకు అరకొర నిధులు కేటాయించారని చెప్పారు. నిరుద్యోగ భృతి, రాజీవ్ యువ వికాసం ఏమైందని ప్రశ్నించారు కేటీఆర్. హైదరాబాద్ మహానగరం అధ్వానంగా మారిందని ఫైర్ అయ్యారు కేటీఆర్. 42 ఫ్లైఓవర్లలో 16 ఫ్లై ఓవర్లు తాము పూర్తి చేశాం..మిగిలిన 6 కూడా పూర్తి చేయలేదన్నారు. కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ ప్రమాదమని గతంలోనే చెప్పామన్నారు. ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కాదు ట్రిలియన్ డాలర్ల అప్పు చేస్తారని సెటైర్ వేశారు కేటీఆర్. ఈ ప్రభుత్వం ఇప్పటికే లక్షా 60 వేల కోట్ల అప్పు చేసిందన్నారు. పేదల కష్టాలు తీర్చే బడ్జెట్ కాదు.. ఇది ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్ అని ఆరోపించారు కేటీఆర్. కాంగ్రెస్ వాళ్ల ప్రాధాన్యత వ్యవసాయం కాదు,ఢిల్లీకి మూటలు పంపడమే ప్రాధాన్యత అని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాంగ్రెస్ నియామక పత్రాలు ఇచ్చిందని ఫైర్ అయ్యారు కేటీఆర్. ప్రభుత్వం చేతగాని తనం వల్ల ఆదాయం పడిపోయిందన్నారు కేటీఆర్. రంకెలు వేయడం కాదు అంకెలు ఎందుకు తారుమారయ్యాయో చెప్పాలన్నారు. అంచనాలు ఎందుకు అందుకోలేదో చెప్పాలన్నారు. రేవంత్ చేతగాని తనానికి ఈ బడ్జెట్ నిదర్శనమని అన్నారు. తొండ ముదిరితే ఊసరవెల్లి..ఊసరవెల్లి ముదిరితే రేవంత్ అని ఫైర్ అయ్యారు కేటీఆర్.

# ఉభయ సభలు శుక్రవారానికి వాయిదా.. ఆరు గ్యారంటీలకు.. ఎంతెంత నిధులు ఇచ్చారంటే..




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ అసెంబ్లీలో భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ముగిసింది. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం.. శాసన సభ, శాసన మండలి.. ఉభయ సభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 3 కోట్ల 4వేల 965 కోట్లతో వార్షిక బడ్జెట్?ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. మూలధన వ్యయం రూ.36 వేల 504 కోట్లు, రెవెన్యూ వ్యయం రూ.2 లక్షల 26 వేల 982 కోట్లుగా భట్టి తెలిపారు. రైజింగ్ తెలంగాణ నినాదంతో ముందుకెళుతున్నామని భట్టి పేర్కొన్నారు. బడ్జెట్ లో గ్యారంటీ పథకాలకు భారీగా నిధులు కేటాయించారు. 6 గ్యారంటీల్లోని 9 స్కీమ్?లకు 56 వేల 84 కోట్లను బడ్జెట్?లో కేటాయించినట్లు ఆర్థిక మంత్రి భట్టి తెలిపారు. రైతు భరోసాకు తెలంగాణ సర్కార్ 18 వేల కోట్లు కేటాయించింది. చేయూతకు 14 వేల 861 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 600 కోట్ల రూపాయలను

కేటాయించడం విశేషం. ఇందిరమ్మ ఇండ్లకు రూ.12 వేల 571 కోట్లు, ఫ్రీ బస్ స్కీంకు రూ.4 వేల 305 కోట్లు, ఫ్రీ కరెంట్ కు రూ.2 వేల 80 కోట్లు, సన్న వడ్ల బోనస్ రూ.18 వందల కోట్లను ప్రభుత్వం కేటాయించింది.రాజీవ్ ఆరోగ్య శ్రీకి రూ.11 వందల 43 కోట్లు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ రూ.723 కోట్లను కేటాయించి ఆరు గ్యారెంటీల అమలు ఎట్టి పరిస్థితుల్లో ఆగదని తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ గ్యారంటీ ఇచ్చింది.

# హెచ్‌సీఏ నిధుల్లో గోల్ మాల్.. రూ.51 లక్షలు అటాచ్ చేసిన ఈడీ




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ అసోసియేషన్(%ఎజూ%) నిధుల అక్రమాలపై ఈడీ విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హెచ్ సీఏకు చెందిన రూ.51 లక్షల ఆస్తులను అటాచ్ చేసింది ఈడీ. అనుమతులు లేకుండా పెద్ద మొత్తంలో స్పోర్ట్స్ పరికరాలు కొన్నట్లు గుర్తించిన ఈడీ..హెచ్ సీఏ నిధులతో ప్రైవేట్ ఆస్తులు కొనుగోలు చేసినట్లు తేల్చింది. హెచ్ సీఏ సెక్రటరీ, ట్రెజరర్లు క్విడ్‌ప్రోకోకు పాల్పడినట్లు ఈడీ గుర్తించింది. హెచ్ సీఏ మాజీ ట్రెజరర్ గా ఉన్న సురేందర్ అగర్వాల్ పై అభియోగం నమోదు చేసిన ఈడీ... క్రికెట్ బాల్స్, బకెట్ చైర్స్, జిమ్ ఎక్విప్‌మెంట్ పేరుతో హెచ్‌సీఏ సబ్ కాంట్రాక్టులు ఇచ్చినట్లు విచారణలో గుర్తించింది. అయితే ఈ కాంట్రాక్టులు అప్పజెప్పినందుకు సురేందర్ అగర్వాల్ కు క్విడ్ ప్రోకో కింద మూడు కంపెనీలు రూ. 90 లక్షలు చెల్లించాయి. సురేంద్ర అగర్ వాల్ తో పాటు అతని కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలకు రూ. 90 లక్షలకు పైగా నగదు జమ చేశాయి. సురేందర్ అగర్వాల్ భార్య, కొడుకు , కోడలు అకౌంట్లకు ఈ నగదు బదిలీ అయ్యింది. సురేందర్ అగర్వాల్ భార్యకు చెందిన కేబీ జ్యువెలర్స్ ఖాతాకు ఈ నగదు చెల్లించారు. దీంతో రూ. 90 లక్షల రూపాయలలో 51.29 లక్షల రూపాయల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.

## ఎల్లంపల్లి నుంచి చెన్నూరుకు 2 టీఎంసీలు ఇవ్వండి

### ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి 2 టీఎంసీలు చెన్నూరుకు విడుదల చేయాలని కోరారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. చెన్నూరులో తాగు, సాగునీటి సమస్యపై ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసినట్లు చెప్పారు. సాగు, తాగు నీళ్ల లేక చెన్నూరులో తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని ఎమ్మెల్యే వివేక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లంపల్లిలో ప్రస్తుతం 12 టీఎంసీలు ఉన్నాయని..ఇందులో 2 టీఎంసీలు విడుదల చేసి చెన్నూరు రైతులను ఆదుకోవాలని మంత్రిని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు వివేక్. ఈ విషయంపై అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని ఉత్తమ్ తనకు హామీ ఇచ్చినట్లు తెలిపారు వివేక్.

## బడ్జెట్ అరచేతిలో వైకుంఠం.. పేజీలు పెరిగాయ్ కానీ.. సంక్షేమం పెరగలేదు: హరీశ్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:**బడ్జెట్ మొత్తం అబద్ధాలేనన్నారు మాజీ మంత్రి హరీశ్ రావు. బడ్జెట్ స్పీచ్ రాజకీయ ప్రసంగంలా ఉందని ఫైర్ అయ్యారు. బడ్జెట్ తో అరచేతిలో వైకుంఠాన్ని చూపించారని మండిపడ్డారు . 72 పేజీల భట్టి బడ్జెట్ అబద్ధమన్నారు. పేజీలు పెరిగాయి తప్ప సంక్షేమం పెరగలేదన్నారు హరీశ్. అసెంబ్లీ సాక్షిగా మహిళలను మరోసారి మోసం చేశారని విమర్శించారు హరీశ్ రావు. మహిళలకు వడ్డీలేని రుణాలు రూ.5 లక్షలే ఇస్తున్నారని చెప్పారు. బడ్జెట్ లో మాత్రం లక్షకోట్ల వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని చెప్పారన్నారు. యూనిఫామ్ కుట్టుకూలీల్లో కూడా అబద్ధాలే చెప్పారన్నారు. తాము 6 లక్షల కొత్త రేషన్ కార్డులిచ్చాం..ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అబద్ధాలు చెప్పారన్నారు హరీశ్ . బడ్జెట్ లో రూ.2500 మహాలక్ష్మి ఊసేలేదు కానీ..అందాల పోటీకి మాత్రం 250 కోట్లు పెట్టారని చెప్పారు. కొత్త పెన్షన్లు దేవుడెరుగు.. ఏడాదిలో 1.5 లక్షల మంది పెన్షన్లు పీకేశారని విమర్శించారు. రుణమాఫీ అయిన వారి కంటే కానీ వారే ఎక్కువ ఉన్నారన్నారు. చేయూత పథకంపై కూడా బడ్జెట్లో మోసం చేశారని తెలిపారు. ఎన్నికలకు ముందు ..ఎన్నికల తర్వాత అన్నీ అబద్ధాలే చెప్పారన్నారు హరీశ్ రావు.

## రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట

- జన్వాడలో డ్రోన్ ఎగురవేసిన కేసులో రేవంత్ రెడ్డిపై కేసు కొట్టివేత
- తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపిన రేవంత్ రెడ్డి న్యాయవాది ముఖ్యమంత్రిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని కేటీఆర్ పై సైఫాబాద్ పీఎస్‌లో కేసు నమోదు
- ఈ కేసును కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లపై వేర్వేరు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులను హైకోర్టు కొట్టివేసింది. జన్వాడలో డ్రోన్ ఎగురవేసిన ఘటనకు సంబంధించి 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో రేవంత్ రెడ్డిపై కేసు నమోదయింది. నార్సింగి పోలీసులు అప్పుడు ఆయనను రిమాండుకు తరలించారు. ఈ క్రమంలో ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని ఆయన తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనల సందర్భంగా జన్వాడ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది పేర్కొన్నారు. తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు రేవంత్ రెడ్డిపై నమోదైన కేసును కొట్టివేసింది.

**కేటీఆర్‌పై కేసు కొట్టివేత**

కేటీఆర్‌పై సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని ఎంపీ అనిల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్షలతో తనపై కేసు నమోదు చేశారని వాదనల సందర్భంగా కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న న్యాయస్థానం ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది.

## కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లనే రాష్ట్రంలో కరువు

**హైదరాబాద్ పెన్ పవర్:**శాసనమండలి ఆవరణలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. వర్షాలు సమృద్ధిగా పడ్డాయి నీళ్లు ఉన్నయి ఎండల వల్ల పంటలు ఎండుతున్నయి అని కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సిగ్గు చేటు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వాటర్ మేనేజ్మెంట్ తెలియక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేసీఆర్ మిషన్ కాకతీయ ద్వారా చెరువులు నింపారు. కాంగ్రెస్ పాలనలో ఆయకట్టు కింద ఉన్న పొలాలు కూడా ఎండిపోతున్నాయి. మార్చి లోనే ఇలా ఉంటే ఏప్రిల్ మే లో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు నాయుడు 10వేల క్యూసెక్కుల నీళ్లు ఎత్తుకుపోతుంటే చూస్తూ ఊరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లనే రాష్ట్రంలో కరువు వచ్చింది. హైద్రాబాద్ లో వాటర్ ట్యాంకర్లు పెరిగాయి. కేసీఆర్ రైతుల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టించారు. కేసీఆర్ మీద కోపంతో ఆ నీళ్లు వాడుకోక పోవడం కరెక్ట్ కాదు. ఇప్పటికైనా ఉన్న నీటి వనరులు వాడుకొని రైతులకు నీళ్లు ఇవ్వాలి. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు.

# ఈ తేదీల్లో జాగ్రత్త.. తెలంగాణలో ఉరుములు, మెరుపులతో ఈదురుగాలుల బీభత్సం తప్పదా..




**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సాధారణం కంటే అదనంగా 4నుంచి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పది దాటితే బయటికి వెళ్లాలంటే జనం భయపడిపోతున్నారు. అయితే ఎండలు,తీవ్రమైన వేడితో సతమతమవుతున్న తెలంగాణ వాసులకు కొంత ఊరట. రాష్ట్రంలో పలుచోట్ల మరో మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అయితే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు, తుఫాను సంభవించే అవకాశం కూడా ఉందని హెచ్చరించింది. ముఖ్యంగా హైదరాబాద్ లో మార్చి 22 నుంచి మూడు రోజుల పాటు వాతావరణం పూర్తిగా మారిపోతుంది..వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక తెలంగాణలోని మిగతా ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయని తెలిపింది. తెలంగాణలో ఉరుములు, బలమైన ఈదురుగాలులు, వడగళ్ల తుఫానులు సంభవించే అవకాశం ఉంది. మార్చి 22న సెంట్రల్, నార్త్ తెలంగాణతో ప్రారంభమై మార్చి 23, 24న దక్షిణ, తూర్పు తెలంగాణ వరకు విస్తరించే అవకాశం ఉంది. తూర్పు తెలంగాణలో తీవ్రమైన తుఫానులు సంభవించే అవకాశం ఉంది.

మార్చి 22, 23 తేదీల్లో తెలంగాణలోని మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, దిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల్‌లలో కూడా ఈదురు గాలులుతో కూడిన తుఫానుకు అవకాశం ఉంది. మరోవైపు ఇదే 22, 23తేదీల్లో హైదరాబాద్ నగరంతో పాటు మరో 17 జిల్లాల్లో వర్షాలు

కురిసే అవకాశం ఉంది. నిర్మల్, ఆసిఫాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, సిద్దిపేట, హన్మకొండ, వరంగల్, జనగాం, మేడ్చల్, యాదాద్రి, సూర్యాపేట, రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, వనపర్తి , నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వడగండ్ల వానలు, బలమైన గాలులు కూడా వీచే అవకాశం ఉంది.

# అన్నీ ఆడోళ్లకేనా.. మగాళ్లకు 2 మందు బాటిళ్లు ఫ్రీగా ఇవ్వండి : మందు బాబులకు ఆ ఎమ్మెల్యే దేవుడయ్యాడు..!



**హైదరాబాద్ పెన్ పవర్:**ఒకే ఒక్కడు.. ఒకే ఒక్క ఎమ్మెల్యే.. దేశం మొత్తంలో మగాళ్లకే కాదు మద్యం ప్రియులకు ఇప్పుడు దేవుడు అయ్యాడు.. ఆ ఎమ్మెల్యేను ఇప్పుడు మందుబాబులకు దేవుడు అయ్యాడు.. సోషల్ మీడియాలో అయితే మీరు ఉండాలి సార్.. మీరు మా టీం కెప్టెన్.. మీలాంటోళ్లే గుండె వెయ్యేళ్లు బతకాలంటున్నారు.. అవును మద్యం ప్రియులకు కొత్తగా దేవుడయిన ఆ ఎమ్మెల్యే ఎవరో తెలుసా.. ఆలస్యం ఎందుకు పూర్తి వివరాలు తెలుసుకుందాం..

కర్నాటక రాష్ట్రం జేడీఎస్ ఎమ్మెల్యే ఎంటీ కృష్ణప్ప.. తిరువేకెరె నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కర్నాటక అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సభ జరుగుతుంది. లిక్కర్ ఆదాయాన్ని 36 వేల కోట్లు నుంచి 40 వేల కోట్ల అంచనాకు పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన నివేదికపై మాట్లాడారు ఎంటీ కృష్ణప్ప..

మందు బాబులు, మద్యం ప్రియులపై స్పందించారు. లిక్కర్ సేల్స్ అంటే మందుబాబుల నుంచి వసూలు చేస్తున్న డబ్బునే మహిళల ఉచిత బస్సు కోసం ఇస్తున్నారు.. మందు బాబుల నుంచి వసూలు చేస్తున్న పన్నులతోనే మహిళలకు నెలకు 2 వేల రూపాయలు ఫ్రీగా ఇస్తున్నారు.. ఇంత చేస్తున్న మందుబాబులకు ప్రభుత్వం ఏమీ చేయకపోతే ఎలా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. వారానికి రెండు బాటిళ్ల మద్యాన్ని ఉచితంగా మందు బాబులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి 40 వేల కోట్ల రూపాయల ఆదాయం తెచ్చిపెడుతున్న మందుబాబులకు.. వారానికి రెండు బాటిళ్లు ఫ్రీ ఇస్తే తప్పేంటని చాలా సీరియస్ గా ప్రశ్నించారు జనతాదళ్ ఎమ్మెల్యే ఎంటీ కృష్ణప్ప.

మగాళ్లకు ఎలాగూ డబ్బులు అయితే ఇవ్వలేం.. కనీసం వాళ్ల కష్టానికి.. వాళ్ల త్యాగాలకు గుర్తింపుగా అయినా రెండు మద్యం బాటిళ్లు ఉచితంగా ఇవ్వాలని అసెంబ్లీలోనే డిమాండ్ చేశారు ఎమ్మెల్యే ఎంటీ కృష్ణప్ప. ఉచిత విద్యుత్ మహిళలకే.. ఉచిత బస్సు మహిళలకే.. ఉచితంగా డబ్బులు మహిళలకే.. అన్నీ మహిళలకే ఇస్తే.. అసలు మగాళ్లు ఏం ఇస్తారంటూ నిలదీశారు జనతాదళ్ ఎమ్మెల్యే ఎంటీ కృష్ణప్ప.

దీనిపై కాంగ్రెస్ పార్టీ సభ్యులు తీవ్రంగా స్పందించారు. మీకు అవకాశం వచ్చినప్పుడు అమలు చేద్దురుకానీ ఇప్పుడు కూర్చోండంటూ చురకలు అంటించారు. మద్యం అమ్మకాలను కంట్రోల్ చేయటానికి.. నియంత్రించటానికి ధరలు పెంచాల్సి వస్తుందని.. మద్యం వినియోగం తగ్గించే విధంగా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలు అయితే కృష్ణప్పపై విరుచుపడ్డారు. మహిళలను అవమానిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల కష్టం మీకేం తెలుసు అంటూ కృష్ణప్పను తిట్టిపోస్తున్నారు.

వీళ్ల గొడవ ఎలా ఉన్నా.. సోషల్ మీడియాలోని మందు ప్రియులు మాత్రం జనతాదళ్ ఎమ్మెల్యేకు వీరతాడు వేస్తున్నారు. మీరు గ్రేట్ సార్.. మీరు వెయ్యేళ్లు బతకాలి.. ఆ గుండె బతకాలి సార్.. మగజాతి జాతిరత్నం మీరు అంటూ పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.

# హైదరాబాద్ లో మగబిడ్డకు రూ. 6 లక్షలు.. ఆడబిడ్డకు రూ. 4 లక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో చిన్న పిల్లల విక్రయాల అంతరాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. 9 మంది నిందితులతో పాటు 18 మంది పిల్లలను దత్తత తీసుకున్న తల్లిదండ్రులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. పిల్లల అమ్మకాల్లో కీలక నిందితురాలు సోము అమూల్యను అరెస్ట్ చేసిన పోలీసులు మీడియా మందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీపీ సుధీర్ బాబు మీడియాకు వివరాలు వెల్లడించారు.




పిల్లల విక్రయాల కేసులో మొత్తం ఇప్పటివరకు 27 మంది నిందితులను అరెస్ట్ చేశాం. ఈ ముఠా నుంచి 10 మంది చిన్నారులను పోలీసులు రెస్క్యూ చేశారు. కాపాడిన చిన్నారుల్లో ఆరుగురు బాలికలు, 4 బాలురు ఉన్నారు. ఈ ముఠా మహారాష్ట్ర, యూపీ , ఛతీస్ ఘడ్ లో పిల్లను సేకరించి.. వెస్ట్ బెంగాల్ , తమిళనాడు , కర్ణాటక, ఏపీ, తెలంగాణాలో పిల్లలను అమ్ముతోంది. ఇప్పటి వరకు 18 మంది చిన్నారులను ఈ ముఠా అమ్మింది.

కీలక నిందితురాలు అమూల్య 10 మంది చిన్నారులను అమ్మింది. అమూల్య , దీప్తి కలిసి మరో 8 మందిని అమ్మినట్లు గుర్తించాం. మగ శిశువులను నాలుగు నుంచి ఆరు లక్షల మధ్య ఆడ శిశువులను రెండు నుంచి నాలుగు లక్షల మధ్య అమ్ముతున్నారు. ఆడ శిశులను రెండు నుంచి మూడు లక్షల మధ్య కొనుగోలు చేసి మూడు నాలుగు లక్షలకు మళ్లీ అమ్ముతున్నారు. అలాగే మగ శిశువులను నాలుగు నుంచి ఐదు లక్షల మధ్య కొనుగోలు చేసి ఐదు నుంచి ఆరు లక్షల మధ్య అమ్ముతున్నారు. మొత్తం 25 మంది శిశువుల అమ్మకాలు జరిగాయి. 16 మందిని రెస్క్యూ చేశాం. ఇంకా 9 మందిని రెస్క్యూ చేయాల్సి ఉంది. ముఠాలో కీలక నిందితురాలు అమూల్య ఆశా వర్కర్ గా పనిచేస్తుంది. దత్తతా అనేది లీగల్ గా జరగడం లేదు, ఇదంతా చట్ట విరుద్ధంగా జరుగుతోంది. జేజే యాక్ట్ ప్రకారం ఆన్ లైన్లో వివరాలను ఎంటర్ చేసి ఆ తర్వాత చిన్నారులను దత్తత తీసుకోవాలి. ఇలా కాకుండా ఏ విధంగా దత్తత తీసుకున్నా చట్ట విరుద్ధమే. అని సీపీ హెచ్చరించారు.

# బడ్జెట్ ప్రసంగమా ? రాజకీయ ప్రసంగమా ?

- అసెంబ్లీ సాక్షిగా అబద్ధాల చిట్టా చదివారు
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనా వికాసాన్ని15 నెలల కాంగ్రెస్ పాలనలో విధ్వంసం చేశారు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** దక్షతతో, బాధ్యతగా హామీలు ఇచ్చాం, నెరవేర్చడం మాకు కష్టం కాదు ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల మీద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. ఒక్క ఏడాది నోరు కట్టుకుంటే అన్ని హామీలు నెరవేరుస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఒక మధ్యంతర బడ్జెట్ తో కలిపి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నది మూడో బడ్జెట్. అజ్ఞానం, అనుభవరాహిత్యం, అహంకారం వెరసి తెలంగాణలో ప్రస్తుతం నడుస్తున్న పాలన అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.రెండేళ్ల పాలన పూర్తి కాక ముందే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారు .. 2050 తెలంగాణ రైజింగ్ ప్రణాళిక తయారు చేస్తున్నాం అని చెప్పడం హస్యాస్పదంకేసీఆర్ గారి నాయకత్వంలో పదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు, కొత్త మండలాల ఏర్పాటుతో పాలన వికేంద్రీకరించబడిందిపదేళ్ల కేసీఆర్ పాలనలో విధ్వంసం మూలంగానే తెలంగాణ తలసరి ఆదాయంలో, తలసరి విద్యుత్ వినియోగంలో నంబర్ వన్ గా నిలిచిందా ? విద్యారంగం, వైద్యరంగంలో మార్పులు, ప్రాజెక్టుల నిర్మాణం, సాగునీటి సదుపాయం మూలంగా పంటల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచింది వాస్తవం కాదా ? పదేళ్లలో పచ్చబడ్డ తెలంగాణను ఎండబెట్టి చోద్యం చూస్తున్నది కాంగ్రెస్. అద్భుతమైన మిషన్ భగీరథ పథకం అమలై ప్రజలు బిందెలు పట్టుకుని వెళ్లే పరిస్థితి లేకుండా మార్చిన తెలంగాణలో మళ్లీ నీటి ఎద్దడితో బిందెలు పట్టుకుని వెళ్లే మంచినీటి కటకట దుస్థితి తెచ్చింది కాంగ్రెస్. పల్లెప్రగతితో పల్లెలు, పట్టణ ప్రగతితో కళకళలాడిన పల్లెలు, పట్టణాలు నేడు పారిశుధ్యం లోపించి కంపుకొడుతున్నాయి. హరితహారం మొక్కలు నీళ్లు పోసే దిక్కు లేక ఎండిపోతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కర్ఫ్యూ పరిస్థితి తీసుకువచ్చిందని అన్నారు.

పారిశుద్ధ కార్మికులు, అంగన్వాడీ, ఆశాలు, ప్రభుత్వ ఉద్యోగుల వరకు అన్ని వర్గాలను ఆశల పల్లకిలో ఊరేగించి అథం పాతాళానికి విసిరేసింది కాంగ్రెసని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ అని రైతులకు ఆశ చూపి మోసం చేశారు. ఎకరాకు ఏడాదికి రూ.15 వేల రైతుభరోసా అని చెప్పి 15 నెలల పాలనలో రెండు సార్లు ఎగ్గొట్టి రూ.12 వేలకు కుదించి కూడా కనీసం మూడు ఎకరాలు ఉన్న రైతులకు ఇవ్వలేదు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు మొదలే పెట్టలేదు .. దానిని అమలు చేస్తున్నాం అని పచ్చి అబద్దాలు చెప్తున్నారు. కౌలు రైతులకు కూడా ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని చెప్పి దాని ఊసెత్తడం లేదు. సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ బోగస్ అని తేలిపోయింది .. అసలు రాష్ట్రంలో పంటల కొనుగోలు అన్నదే ప్రహసనంగా మారింది. కాంగ్రెస్ 15 నెలల పాలన పాపం ఫలితంగా 450 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. విద్యారంగంలో కాంగ్రెస్ 15 నెలల పాలన విధ్వంసం రేపింది .. గురుకుల పాఠశాలలలో 50 మందికి పైగా విద్యార్థులు వివిధ కారణాలతో మరణించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, కేసీఆర్ పాలనలో పూర్తయిన పరీక్షల ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందించి మేమే ఇచ్చాం అని గొప్పలు చెప్పుకుంటున్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో వెలుగులు మాయమై చీకట్లు అలుముకున్నాయి. కేవలం 15 నెలలలో రూ.లక్ష 58 వేల కోట్లు అప్పులు చేసి ఒక్క పథకం అమలు చేయలేదు .. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. బడ్జెట్ ప్రసంగం నిండా అన్నీ అబద్దాలే వండి వార్చారు. ధ్వంసం, విధ్వంసమే కాంగ్రెస్ రచన .. నవ నిర్మాణాన్ని నరనరాన నింపుకుని పనిచేసిన కేసీఆర్ సర్కార్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు.

## సంక్షేమం- అభివృద్ధి సమతూకంగా రాష్ట్ర బడ్జెట్

**హైదరాబాద్ పెన్ పవర్:** సంక్షేమం అభివృద్ధి రెండు కండ్లలా రాష్ట్ర బడ్జెట్ ఉందని రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా బడ్జెట్ ఉంది. ఇది సామాన్యుల బడ్జెట్. అన్ని రంగాలకు అన్ని వర్గాలకు మేలు చేసేలా ఈ బడ్జెట్ ఉందన్నారు.

తెలంగాణ 2025-26 రాష్ట్ర బడ్జెట్ అన్నివర్గాల సమున్నతికి అద్దం పట్టేవిధంగా ఉంది. విద్య, వైద్యం, ఉపాధి, పారిశ్రామిక, మహిళా, రైతుల విభాగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రభుత్వం కేటాయించిన నిధులు రానున్న కాలంలో ఉత్తమ ఫలితాలను ఇవ్వనున్నాయి.

పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలలో ప్రధానమైన ఆరు గ్యారంటీలకు నిధులు ఇవ్వడం అభినందనీయం. ఇవేగాక వివిధ సందర్భాలలో ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో నిధుల రూపు కల్పించి చేతల ప్రభుత్వమని నిరూపించుకోవడం ప్రశంసనీయం

అభివృద్ధి పథకాలను ప్రజా సంక్షేమాన్ని సమతూకంగా పాటిస్తూ దాదాపు 3 లక్షల కోట్లకు పైగా బడ్జెట్‌గా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం సఫలమైంది.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనల మేరకు దళిత , బడుగు బలహీన వర్గాల ఆర్థిక పురోగతికి మార్గదర్శనం చేసే ఈ బడ్జెట్‌లను శాసనసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టి సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు కాంగ్రెస్ నిబద్ధతను ప్రస్ఫుటిస్తుంది. ఈ తెలంగాణ బడ్జెట్ ప్రస్తుత, భవిష్యత్ తరాల ప్రగతికి ఉజ్వల బాట వేస్తుందని అన్నారు.

## అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే బడ్జెట్

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని మంత్రి కొండ సురేఖ అన్నారు. ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ... మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉంది.యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రశంసనీయం. సవాళ్ళపై స్వారీ చేస్తూనే... రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుంది. అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క, . శాసనమండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబు కి అభినందనలని అన్నారు. .

## సన్న వడ్లకు రూ.500 బోనస్:

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర రైతులనుండి కొనుగోలు చేసే సన్న ధాన్యానికి ప్రతి క్వింటాలుకు 500 రూపాయల చొప్పున అదనపు ప్రోత్సాహాన్ని (బోనస్) చెల్లిస్తున్నాం. దీని వల్ల రాష్ట్రంలో సన్న రకాల వరిసాగు గణనీయంగా పెరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

అకాల వర్షాల వల్ల ధాన్యం పాడవకుండా, పండిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో ఎటువంటి నష్టం జరుగకుండా, గంట గంటకూ వాతావరణ సూచనలను అటు రైతులకు, ఇటు కొనుగోలు కేంద్రాలకు తెలియజేస్తున్నాం. అధునాతన డ్రైయర్లు, ధాన్యం క్లీనర్లు, తగినన్ని టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది. 2024-25 ఖరీఫ్ సీజన్ లో పది లక్షల ముప్పై ఐదు వేల నాలుగు వందల ఎనభై నాలుగు (10,35,484) మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, పన్నెండు వేల ఐదు వందల పదకొండు కోట్ల డెబ్బై ఆరు లక్షల రూపాయలు (12,511.76 కోట్లు) వారి ఖాతాలలో జమ చేయడమైనది. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా చేపట్టాలన్న ప్రభుత్వ లక్ష్యంతో, ప్రోత్సాహక సబ్సిడీని అందిస్తున్నాం. వ్యవసాయ శాఖకు ఈ బడ్జెట్ లో 24,439 కోట్లు కేటాయించామన్నారు.

# ఈ బడ్జెట్లో తెలంగాణ ప్రజలకు దక్కేది గుండు సున్న



**హైదరాబాద్ పెన్ పవర్:** రేవంత్ రెడ్డి అసమర్థతకు, చాతకానితనానికి, పరిపాలన వైఫల్యానికి నిలువుటద్దం ఈ బడ్జెట్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. . నమ్మి ఓటేసిన పాపానికి నాలుగు కోట్ల మందిని కాంగ్రెస్ నిలువునా ముంచిందని విమర్శించారు. పదేళ్ల ప్రగతి రథచక్రానికి పంచర్ చేసిన బడ్జెట్ ఇదని మండిపడ్డారు. ఇచ్చిన మాటకు కాకుండా ఢిల్లీకి మూటలు పంపడం పైననే బడ్జెట్ లో దృష్టి పెట్టారన్నారు. తెలంగాణ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమానికి పెను ముప్పులా ఉన్న 40% కమిషన్ కాంగ్రెస్ బడ్జెట్ ను బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.

కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలు, ఆడబిడ్డలు, రైతులు, రాష్ట్ర బడ్జెట్ పట్ల ఎంతో ఆశతో ఎదురు చూశారు. కానీ భట్టి విక్రమార్క గంటన్నర సుదీర్ఘ ఉపన్యాసం తర్వాత ఆరు గ్యారంటీలు గోవిందా గోవిందా అని అర్థమైంది. నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీ లు అనే మాటకు పాతర వేశారు.

నెలకు 2500 రూపాయలు ఇస్తామని ఏ మహిళలకైతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందో ఇప్పుడు ఆ మహిళలంతా ఈ బడ్జెట్ను చూసి షాక్ అయ్యారు. వంద రోజుల్లో 4000 రూపాయల పెన్షన్ వస్తుందని ఎదురుచూసిన వృద్ధులకు నిరాశ మిగిలిందని అన్నారు.తుల బంగారం దిక్కులేదు. నెలకు 2500 రూపాయల మహాలక్ష్మి దిక్కులేదు. నెలకు 4000 రూపాయల పెన్షన్ ఊసే లేదు.

కెసిఆర్ గారి ప్రభుత్వంలో నేతన్నకు పెద్దపీట వేస్తూ చేనేతకు పెట్టిన బడ్జెట్ 1200 కోట్ల రూపాయలు. కానీ ప్రస్తుత బడ్జెట్లో వారికి కేవలం 370 కోట్లు మాత్రమే కేటాయించారు. ఫ్రీ బస్సుతో ఓవైపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. కానీ వారికి హామీ ఇచ్చిన ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు గురించి ఈ బడ్జెట్లో అతీగతి లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల మంది ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వాళ్ల గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

స్విగ్గి,జొమాటో లాంటి గిగ్ వర్కర్ల కోసం ఒక బోర్డు పెడతామని రాహుల్ గాంధీ గారే స్వయంగా చెప్పారు వారి గురించి కూడా ఒక మాట లేదు.73% ఫిట్మెంట్ లో కేసీఆర్ గారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేస్తే వారికి ఇంకా ఎక్కువ న్యాయం చేస్తామని అధికారంలోకి వచ్చి వారి గురించి బడ్జెట్లో ఒక మాట కూడా చెప్పలేదు పిఆర్సి గురించి కానీ పెండింగ్లో ఉన్న ఐదు డిఏ ల గురించి కానీ ఒక మాట కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించలేదు. కులగణన పేరుతో బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని దారుణంగా మోసం చేసింది. యాదవ సోదరులకు ఇస్తానన్న గొర్ల గురించి ఈ ప్రభుత్వం బడ్జెట్లో పట్టించుకోలేదు. వైన్ షాపుల్లో 25% రిజర్వేషన్ ఇస్తానని గౌడ్ అన్నలకు ఇచ్చిన హామీని ఈ బడ్జెట్లో పట్టించుకోలేదు. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 12 లక్షలు దళితులకు ఇస్తామని గొప్పగా చెప్పుకొని దళితులకు వెన్నుపోటు పొడుస్తూ ఈ బడ్జెట్లో అంబేద్కర్ అభయ హస్తం గురించి మాట మాత్రం కూడా ప్రస్తావించలేదు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ అశోక్ నగర్ లో హామీ ఇచ్చారు. కానీ ఇవాళ నిరుద్యోగుల ఊసే ఎత్తడం లేదు.

కెసిఆర్ గారి ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్లు, చేసిన రిక్రూట్ మెంట్లకు అపాయింట్మెంట్ లెటర్లు ఈ ప్రభుత్వం ఇస్తూ తమ ఘనతగా చెప్పుకుంటుంటే నిరుద్యోగులు నవ్వుకుంటున్నారు. నిరుద్యోగ భృతి గురించి బడ్జెట్లో లేదు. 5 లక్షల విద్యా భరోసా కార్డు ప్రస్తావన లేదు. ఉన్న గురుకులాలనే నడపలేని అసమర్థులు 83 పైచిలుకు గురుకుల విద్యార్థులు చచ్చిపోతే ఏమి చేయలేని అసమర్థులు కొత్త స్కూళ్లు కడతామని బిల్డప్ ఇవ్వడం సిగ్గుచేటు

ఇవాళ హైదరాబాద్ మహానగరం అధ్వాన నగరంగా మారింది. మున్సిపల్ శాఖను నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి అసమర్థతతో పనులన్నీ పెండింగ్లో పడిపోయాయి. పేదలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళితే కనీసం గోలీలు ఇచ్చే దిక్కులేదు.తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నాభిన్నం చేసింది. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ చేస్తామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలకు ట్రిలియన్లో ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా తెలియదు. ట్రిలియన్ డాలర్లు అప్పు మాత్రం చేసేలాగా ఉన్నారు. కెసిఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో నాలుగు లక్షల 17 వేల కోట్ల రూపాయల అప్పు చేస్తే ఆరోజు కాంగ్రెస్ నేతలు కారు కూతలు కూశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే ఒక్క సంవత్సరంలో లక్ష 60 వేల కోట్లు చేసింది . ముఖ్యమంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకున్నారు. 20% కమిషన్ పాలన దేశానికి సిగ్గుచేటు. 6 గ్యారంటీల అమలను పక్కనపెట్టి ఢిల్లీకి మూటలు పంపడానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది.మూసి లూటిఫికేషన్ మాత్రమే రేవంత్ ప్రథమ ప్రాధాన్యం. ఆ లూటిఫికేషన్ ద్వారానే ఢిల్లీకి మూటలు పంపుతున్నారు. ఏ ఒక్క ఊర్లోనైనా వందకు వందశాతం రుణమాఫీ జరిగిందని రుజువు చేస్తే మా శాసన సభ్యత్వాలను వదులుకుంటామని చేసిన చాలెంజ్ కు ప్రభుత్వం ఇప్పటిదాకా స్పందించలేదు. కోటిమంది రైతు కూలీలకు 12000 ఇస్తామని హామీ ఇచ్చి దాని గురించి ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ బడ్జెట్లో మాత్రం దాన్ని ప్రారంభించామని చెప్పుకుంటున్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా రైతు కూలీలు తమకు ?12,000 వచ్చాయని చెప్తే ఏ శిక్ష కైనా సిద్ధం. నిన్నటిదాకా 20% కమిషన్ గా ఉన్న ప్రభుత్వాన్ని, 40 శాతం కమిషన్ ప్రభుత్వంగా మార్చి ఢిల్లీకి మూటలు పంపేందుకు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది. రేవంత్ తెలివి తక్కువ తనం వల్ల ప్రభుత్వ అసమర్థ వల్లనే 73 వేల కోట్ల ఆదాయం పడిపోయింది. రేవంత్ రెడ్డి నెగిటివ్ పాలసీస్, నెగిటివ్ పాలిటిక్స్ వలన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గింది. మీడియా ముందు రంకెలు వేసే రేవంత్ రెడ్డి అంకెలు ఎందుకు ఆగమయ్యాయో చెప్పాలి. తమ బడ్జెట్ వాస్తవాలకు దగ్గరగా ఉంది. నేల విడిచి సాము చేయలేదని , గాల్లో మేడలు కట్టడం లేదని గత బడ్జెట్లో భట్టి గారు గొప్పగా చెప్పుకున్నారు. కానీ బడ్జెట్ ఎందుకు అంచనాలకు చేరుకోలేకపోయింది. 73 వేల కోట్ల ఆదాయం తగ్గిందని ముఖ్యమంత్రి ఎందుకు చెప్తున్నారో బట్టి విక్రమార్క గారు సమాధానం చెప్పాలి. నమ్మి ఓటేసిన పాపానికి నాలుగు కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది. పదేళ్ల ప్రగతి రథచక్రాన్ని పంచర్ చేసిన బడ్జెట్ ఇది.

రేవంత్ రెడ్డి అసమర్థతకు చాతకానితనానికి, పరిపాలన వైఫల్యానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గట్టిగా పడ్డ పునాది కాంగ్రెస్ ఒక సంవత్సరం పాలనలోనే బీటలు వారింది. ఆకాశం నుంచి పాతాళానికి ఆర్థిక వ్యవస్థ కూరుకుపోతున్నది. ఇందుకు కాంగ్రెస్ పార్టీని బాధ్యత తీసుకోవాలని అన్నారు.

ఆనాడు మేము సంవత్సరానికి 40,000 కోట్లు అప్పు చేస్తే కాంగ్రెస్ నేతలు రంకెలు వేసి నోటికొచ్చిన మాటలు మాట్లాడారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఒక్క సంవత్సరంలోనే 1,60,000 కోట్ల అప్పుచేసి ఒక్క కొత్త ప్రాజెక్టు ఒక కొత్త పథకాన్ని కూడా ప్రారంభించలేదు. మళ్లీ లక్షల కోట్ల అప్పుకు ఈ బడ్జెట్లో టార్గెట్ పెట్టుకున్నారు. తొండ ముదిరితే ఊసరవెల్లి అవుతుందనేది పాత సామెత. ఊసరవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అవుతుందనేది కొత్త సామెత. కాంగ్రెస్ ఉంది అంటేనే కరెంటు ఉండదు కాంగ్రెస్ కరోనా వైరస్ కంటే ప్రమాదం. కాంగ్రెస్ పాలనలో సంక్షేమానికి సమాధి. అభివృద్ధి అడ్రస్ గల్లంతు. ప్రజలకు ఇచ్చిన హామీలకు గోరి. కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రం 6000 కోట్ల రూపాయలను పప్పు బెల్లం లాగా పంచి పెట్టాలని అనుకుంటున్నారు. తెలంగాణ సొత్తును కాంగ్రెస్ కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ప్రజలు సిద్ధంగా లేరు. కాంగ్రెస్ కార్యకర్తలకు 6000 కోట్లు ఇవ్వడం యువ వికాసం కాదు తెలంగాణ వినాశనం. ఇప్పటికైనా ఢిల్లీకి మూటలు పంపే అలవాట్లు మానుకొని రైతుల ఆత్మహత్యల మీద దృష్టి పెట్టాలి. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే సిగ్గు లేకుండా ఈ ప్రభుత్వం అందాల పోటీలు పెడుతుంది. ఆ విషయాన్ని కూడా బడ్జెట్లో చెప్పుకోవడం సిగ్గుచేటు. ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్ ను మేము వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల ఆందోళన

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణా అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎండిన వరి పంటతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ ఆవరణలో ఆందోళన చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాపం రైతన్నలకు శాపం అంటూ నినాదాలు చేశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే అందాల పోటీలా అంటూ నినదించారు. ఆ తర్వాత మీడియా పాయింట్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎందుతున్నయంటే అందుకు ముందు చూపులేని ఈ సన్నాసి ప్రభుత్వం, మూర్ఖపు ప్రభుత్వమే కారణమని అన్నారు.లక్షల ఎకరాల పంటలు ఎండిపోతున్నాయంటే దానికి కారణం రాష్ట్ర ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఎండల వలన పంటలు ఎండిపోతున్నాయని ముఖ్యమంత్రి చేతగాని మాటలు చెబుతున్నాడని, అందుకు ముమ్మాటికి కారణం రేవంత్ రెడ్డేనని విమర్శించారు.

## సిద్దిపేట జిల్లాలో పదవ తరగతి పరీక్షలు జరుగు 79 కేంద్రాల వద్ద

**163 బిఎన్ ఎస్ ఎస్, 2023 సెక్షన్ అమలు**

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ**

**హైదరాబాద్ పెన్ పవర్:**సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 21-03-2025 నుండి 4-04-2025 వరకు, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న 79 పరీక్ష కేంద్రల వద్ద 163 బిఎన్ ఎస్ సెక్షన్ విధించనైనది, తేది 21-03-2025 నుండి 4-04-2025 వరకు ఉదయం 700 నుండి మధ్యాహ్నం 3:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ ప్రజలు గుమికూడా వద్దు పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరీక్షల సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. పరీక్షా సమయానికి గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.